నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 17 జనవరి 2025 | పేజీలు 8


# సినిమా హాలులో.. మహిళ పట్ల అసభ్య ప్రవర్తన

## ఆకతాయిల అలజడి - ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోని పోలీసులు

**నెల్లూరులో మంగళవారం పట్టపగలు సంక్రాంతి రోజు సభ్య సమాజం తలదించుకునే ఘటన జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.. అసలు విషయానికి వస్తే..**

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలోని పొగతోటలో ఒక సినిమా హాలుకు కొత్తగా విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చూడాలని దంపతులు ఉదయం ఐదున్నర గంటలకు సినిమా హాలు వచ్చారు. తమ అభిమాన హీరో సినిమా చూడాలని ఎంతో సంతోషంగా వచ్చిన ఆ దంపతులకు ఈ సంక్రాంతి పీడ కలగా మిగిలింది. సినిమా మొదలైన కాసేపటి తర్వాత భార్యాభర్తల కూర్చున్న వెనకాల కొంత మంది ఆకతాయి రౌడీలు ఆమెను వెనుక నుంచి కాలుతో తన్నడం మొదలు పెట్టారు. ఆమె ఒకటికి మూడుసార్లు కాళ్లు తగులు తుందని చెప్పిన తర్వాత కూడా.. మళ్లీ ఆమెను కాలు తగిలించడంతో తన భర్త లేచి **'ఏరా ఎలా ఉంది'** అన్నందుకు అతని చంప పగలగొట్టారు. తప్పు మీరు చేసి నా భర్తను కొడతారా.. అని ఆ వివాహిత ఆమె భర్త వారి మీద కంప్లైంట్ చేయడానికి సినిమా హాల్ నుంచి బయటకు వచ్చారు. పట్టపగలు సినిమా హాల్లో వందల మంది కూర్చునే ఉన్న ఇలాంటి మృగాలు ఇలా బరితెగించి ప్రవర్తిస్తున్నా.. సినిమా చూడడానికి వచ్చిన ఏ ఒక్కరూ స్పందించకపోవడం దారుణం. ఈ సమయంలో కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వచ్చిన పోలీసులు వారిని బయటికి పంపించేశారు తప్ప.. వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సినిమా హాల్లోని సిబ్బంది ఆ మహిళకు న్యాయం చేయడం కోసం పోరాడారు. ఆ భార్యాభర్తలు చాలా బాధతో సినిమా హాల్ నుంచి వెళ్ళిపోయారు. సినీప్రియులకు ఆకతాయిల నుంచి రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.



# ఏటి పండుగ ఏర్పాట్లు పరిశీలించిన వేమిరెడ్డి

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 53వ డివిజన్ పరిధిలోని పెన్నానది ఒడ్డున గురువారం సాయంత్రం ప్రతిష్టాత్మకంగా జరిగే ఏటి పండుగ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వారికి మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీటి కేంద్రాలు, వైద్య కేంద్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన శానిటేషన్ విభాగం ఏటి పండుగ జరిగే పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ఏర్పాటు, భక్తుల ఇబ్బందులను గమనించేందుకు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులను కోరారు. అలాగే పెన్నా బ్యారేజ్‌పై రాకపోకలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారుకు వేమిరెడ్డి తెలిపారు.



# టౌన్ ప్లానింగ్‌లో.. నూతన సంస్కరణలు అమలు

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

దేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టణాభివృద్ధి, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించి రాష్ట్రంలో సంస్కరణలను చేపట్టామన్నారు. దాదాపు 18 అంశాలలో మార్పులు చేసి ప్రజలకు అనుకూలంగా సులభతరం చేశామన్నారు. ఇంటి నిర్మాణదారులు, అలాగే లేఅవుట్ నిర్వాహకులు అత్యంత సులువుగా



-మిగతా 2లో

సభ్యత్వాలలో కోటి మైలురాయి దాటి

# చరిత్ర సృష్టించిన టీడీపీ

- మొదటి రెండుస్థానాల్లో నెల్లూరు నగరం, ఆత్మకూరు ఉండటం సంతోషం
- ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్.అబ్దుల్ అజీజ్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**



సభ్యత్వాలలో కోటి మైలురాయి దాటి తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించిందని ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కోటికి పైగా ప్రజలు పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని టీడీ పీ పట్ల వారికి ఉన్న విశ్వసనీయత, విధేయతను చూపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి రెండుస్థానాల్లో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని నెల్లూరు నగరం, ఆత్మకూరు నియోజ కవర్గాలు ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు 19వ తేదీ వరకు చేసుకోవచ్చని, ఇంకా ఎవరైనా సభ్యత్వ నమోదు చేసుకోకపోతే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# సూర్య ఘర్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలి

## విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్

రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇందన వినియోగం, ఉత్పత్తిపై ఎక్కువగా దృష్టి సారించాయని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ పేర్కొన్నారు. నెల్లూరు విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో నెల్లూరు జిల్లా టౌన్, రూరల్ డివిజన్ అధికారులతో సూర్య ఘర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

లోపల పేజీలో

ఘనంగా పార్వేట ఉత్సవం 8లో

# ఆత్మకూరులో ఎన్టీయార్ వర్ధంతివేడుకలు రేపే : తుమ్మల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల18వ తేదీన దివంగత ముఖ్యమంత్రి, సినీరంగంలో అత్యంత ప్రతిభాహీరోగా రాణించిన డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసి ప్రజలజీవనస్థితిగతులనే మార్చివేసిన నందమూరి తారకరామారావు 29వవర్ధంతిని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు గావించామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. సినీ, రాజకీయరంగాల్లో ధృవతారగా వెలిగి తెలుగువారి కీర్తిని ఖండాంతరాలకు విస్తరించిన మహానాయుడు ఎన్‌టిఆర్ అని ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని 18వతేదీ శనివారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తామన్నారు. ప్రత్యేకంగా రక్తదానశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అనంతరం స్తానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు,రొట్టెలు పంచిపెడతామని, తదుపరి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం, బిజెపి, జనసేన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నందమూరి కుటుంబ అభిమానులు విరివిగా తరలిరావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి



వెంకటేశ్వర్లునాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా నిత్యాన్నదాత మనుమరాలి జన్మదిన వేడుకలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మొదటి మనవరాలు ప్రవ్యరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం అన్నదాన భవనంలో అందరితో కలిసి కేక్‌ని కట్ చేసి ప్రవ్య రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రవ్యరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన నిత్యాన్నదాన భవనంలో కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా నిత్యాన్నదాత, కంచి పరమేశ్వర రెడ్డి సుదూర ప్రాంతాల నుంచి హాస్పిటల్‌కు వచ్చే పేషెంట్స్‌కు, వారి యొక్క అటెండర్స్, హాస్పిటల్ సిబ్బంది, అన్నదాన కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆనందంగా అన్నదానాన్ని సేవించి ప్రవ్యరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రమేశ్వర రెడ్డి సతీమణి, కుటుంబ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు మున్సిపాలిటీలో

# బలాబలాలు మార్పుకు రంగంసిద్ధం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్‌కౌన్సిల్‌లో బలాబలాలు మారనున్నాయా అంటే తాజా పరిణామాలనుబట్టి అది నిజమయ్యే పరిస్థితి కన్పిస్తోంది. ఈమేరకు రంగం సిద్ధమైందని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. పలువురు వైసిపి కౌన్సిలర్ల చేరికకు స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని కూడా తెలుస్తోంది. ఇటీవల ఇద్దరు కౌన్సిలర్లు వైసిపినివీడి టీడీపీలో చేరగా ఎన్నికల సమయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్, మరో ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. మున్సిపాలిటీలో 23వార్డులుండగా గత ఎన్నికల్లో షేక్ గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులునాయుడులు టీడీపీ అభ్యర్థులుగా పోటీచేసి విజయం సాధించారు. షేక్ దిల్షాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు వైసిపి రెబల్స్‌గా పోటీచేసి గెలుపొందారు. 19మంది వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో అప్పట్లో ఎస్టీ మహిళకు రిజర్వు కాబడిన చైర్‌పర్సన్ స్థానానికి వైసిపికి చెందిన గోపారం వెంకటరమణమ్మ ఎన్నికయ్యారు. వైస్‌చైర్మెన్లుగా వైసిపికిచెందిన షేక్ సర్దార్, డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కాగా దిల్షాద్‌బేగమ్, శివకోటారెడ్డిలు ఇండిపెంట్లుగా గెలుపొందినా వైసిపితోనే కొనసాగుతుం డేవారు. కాగా వైసిపిలో కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అనతికాలంలోనే ఆపార్టీపై తిరుబాటుబావుటా ఎగురవేసి తరచూ వైసిపి ఎమ్మెల్యేపైనా, మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపైనా, నిధుల దుర్వినియోగంపైనా విమర్శలు చేస్తూ రెబల్‌గా కొనసాగుతుండేవారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, ఉమ్మడిరాష్ట్ర మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరులో ఆనం రామనారాయణరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేశారు. ఆసమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు తెలుగుదేశంలో చేరారు. ఆనం రామ నారాయణరెడ్డి విజయం సాధించడంతోపాటు రాష్ట్రమంత్రివర్గంలో దేవా దాయశాఖామంత్రి పదవి పొంది కొనసాగుతూ అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేకశ్రద్ధతో పనిచేస్తున్నారు. దాంతో ఆకర్షితులైన వైసిపి కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు రెండు రోజులక్రితం తెలుగుదేశంలో చేరారు. మొత్తం కౌన్సిల్‌సభ్యులసంఖ్య 23కాగా 12వవార్డు వైసిపి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి మృతిచెందగా అక్కడ ఇంకా ఎన్నిక జరగలేదు. దాంతో కౌన్సిల్ సంఖ్య 22కాగా ఇప్పటికే తెలుగుదేశంలో సంఖ్య 9కి చేరింది. వైసిపి సభ్యుల సంఖ్య 12కు తగ్గింది.

ఇరువురిమధ్య వ్యత్యాసం కేవలం 3కాగా నలుగురు వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారని, ఈమేరకు టిడిపి నేతలతో చర్చలు కూడా జరిగాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదం కోసం వేచి ఉన్నారని తెలుస్తోంది. అదేజరిగితే కౌన్సిల్‌లో తెలుగుదేశం మెజారిటీగా ఉండే పరిస్థితి కన్పిస్తోంది. మున్సిపల్ కౌన్సిల్‌లో పూర్తిమెజారిటీ వైసీపీది కాగా ఏదేని తీర్మానాలు చేయాలంటూ తెలుగుదేశంకు ఇబ్బందిగా ఉండగల దని పలువురు భావిస్తుండేవారు. కానీ పరిణామాలు చూస్తుంటే ఇప్పటికే టీడీపీ బలం 9కి చేరడం, మరో నలుగురు కూడా టిడిపి వైపు చూస్తున్నా రన్న ప్రచారంతో రానున్న రోజుల్లో కౌన్సిల్‌లో బలాబలాలు తారుమారు కానున్నాయని, టిడిపి మెజారిటీగా ఉంటుందని, అదీగాక ప్రధానమైన చైర్‌పర్సనే తెలుగుదేశంలో చేరడంతో కౌన్సిల్‌లో అధికార తెలుగుదేశం బలం పుంజుకోనుందని, బలాబలాలు తారుమారుకానున్నాయని, భవిష్యత్తులో కౌన్సిల్‌లో తీర్మానాలకు ఇబ్బంది ఉండబోదని ప్రచారం జోరుగా సాగు తోంది. ప్రస్థుతం 22మందిలో 9మంది తెలుగుదేశం పక్షాన, 13మంది వైసిపి పక్షాన ఉన్నారు. ఇక కోఆప్షన్ సభ్యులు ముగ్గురుకాగా ఒకరు రాజీనామా చేయగా ఒకరు తెలుగుదేశంలో చేరారు. ఒక్కరు మాత్రమే వైసిపి పక్షాన ఉన్నారు.

# సూర్య ఘర్ పై విస్తృతంగా ప్రచారం చేయాలి

### ▶ విద్యుత్ శాఖ ఎస్‌ఈ విజయన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో నెల్లూరు జిల్లా టౌన్, రూరల్ డివిజన్ అధికారులతో సూర్య ఘర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ విజయన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇందన వినియోగం, ఉత్పత్తిపై ఎక్కువగా దృష్టి సారించాయి. అందులో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ఇండ్ల పైకప్పుల (రూఫ్ టాప్) రోప్ పై సౌర పలకలు ఏర్పాటు చేసుకొని ఇంటి అవసరాలకు తగ్గ విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాయన్నారు. దీనికోసం కిలోవాట్ల వారీగా రాయితీ ఇస్తున్నాయని బ్యాంకు రుణ సదుపాయాలను అందిస్తున్నాయని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు సౌర వెలుగులను అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని. పీఎం సూర్యఘర్ పథకం క్రింద రెండు కిలోవాట్ల రూట్ టాప్ సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఉచితంగా అందివ్వనుందన్నారు. ఈ ప్రాజెక్టు కింద కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం ఖర్చు భరించనున్నాయన్నారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు ప్రతినెలా 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందజేస్తుందని స్మార్ట్ మీటర్లను కూడా ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ సోమశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ పరంధామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్‌ఫార్మర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్, భాను నాయక్, రాము, మునీంద్ర, టౌన్, రూరల్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్లు, సోలార్ వెండర్స్ పాల్గొన్నారు.

### టౌన్ ప్లానింగ్‌లో..

# నూతన సంస్కరణలు అమలు



*(మొదటి పేజీ తరువాయి)*

మున్సిపల్ అనుమతులు పొందేలా తయారు చేశామన్నారు. దాంతో రియల్టర్లు, బిల్డర్లు, అపార్ట్‌మెంట్ నిర్మాణదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థలో వివిధ రకాల అనుమతుల కోసం పెండిరగ్‌లో ఉన్న 11 మంది దరఖాస్తుదారులను సమావేశానికి పిలిపించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వాటిలో ఏడు దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు జారీ చేశారు. కొన్ని అంశాలకు సంబంధించి విజయవాడలోని పురపాలక శాఖ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్లతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి అనుమానాలను నివృత్తి చేయిం చారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖలో తీసుకు వచ్చిన సంస్కరణలను అమలు చేసే దశలో నెల్లూరు నగరపాలక సంస్థ ముందుండాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనధి కార లేఅవుట్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎవరి మీద ఎటువంటి కక్ష సాధించాలని ఉద్దేశం తమకు లేదన్నారు. లే అవుట్ యజమానులు, వ్యాపారులు అన్ని అను మతులు తీసుకుంటే, పన్నులు జీఎస్టీ తదితరాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరు తుందన్నారు. సమావేశంలో ఆర్డీఓ అనూష, టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి చదవుకు ఆర్థికసాయం : యుటీఎఫ్

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** యుటిఎఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో విద్యాఖర్చుల నిమిత్తం ఇడుపులపాయలో బీటెక్ చదువుతున్న ఎన్.వి కంద్రిక గ్రామానికి చెందిన ఎస్.పుష్పలతకు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తున్నారు. అదే క్రమంలో గురువారం చేజర్లలోని యుటీఎఫ్ కార్యాలయంలో చేజర్ల మండల తహసిల్దార్ బి.మురళి, ఎంపీడీవో విజయలలిత, ఎంఈఓ-2 మస్తానయ్య చేతుల మీదుగా పుష్పలత కి రూ.20వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో మంచి కార్యక్రమమని చేజర్ల యుటీఎఫ్ యూనియన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల యుటీఎఫ్ నాయకులు రవిబాబు, రమణయ్య, వెంకట కృష్ణారెడ్డి, ఏ.సుబ్రహ్మణ్యం, జి.సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, బుజ్జయ్య, ఆదిశేషయ్య, తనూజ, వెంకటసుబ్బమ్మ, వెంకట రమణమ్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు యుటీఎఫ్ చేజర్ల మండలశాఖ వారు ధన్యవాదాలు తెలియజేశారు.



# మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు రూ.3,984.86 కోట్లు



- 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం, 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాములు
- మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు : భాజపా నేతలు సంతోషం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీహరికోటలో మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం అత్యున్నత స్థాయికి చేరుకుందని, మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుతో, భారత్ అంతరిక్ష రంగంలో మరింత శక్తిని పొందనుంది. ఇది దేశం కోసం గర్వకారణం అన్నారు. మానవ సహిత అంతరిక్ష మిషన్ల సామర్థ్యాన్ని పెంచడంలో ఈ కేంద్రం కీలకంగా మారనుందని చిలకా ప్రవీణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు రూ.3984.86 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధించి, ప్రపంచస్థాయి శక్తిగా ఎదగనుంది అని అన్నారు. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం స్థాపన, 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాముల బృందం దిగిపడే లక్ష్యాలను సాధించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని చిలకా ప్రవీణ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో భారత అంతరిక్ష రంగం మరిన్ని విజయాలను సాధించి, ప్రపంచంలోని అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు.

# భూవివాదం పై ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- పలువురికి గాయాలు
- బాట గ్రామంలో ఉద్రిక్తత

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నాగినేనిగుంట పంచాయితీ బాట గ్రామంలో గురువారం భూ వివాదం పై ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గ్రామ పరిధిలోని ఓ ప్రభుత్వ భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రారంభంలో వివాదానికి తావిచ్చిన సమస్య చిలికి చిలికి పెద్దదై ఘర్షణకు దారితీసింది. దీంతో పలువురికి తీవ్ర గాయాలు అవడంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చివరికి ఇరువర్గాలు మర్రిపాడు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని ఒక వర్గం అలా కాదు తమకు న్యాయం చేయాలని మరొక వర్గం ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# టీడీపీ నాయకునికి మాతృవియోగం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం డి.సి.పల్లిలో తెలుగుదేశం నాయకులు గవిని స్థానిక్‌బాబు, గవిని సత్యంబాబు, గవిని విజయ్‌బాబుల మాతృమూర్తి గవిని ప్రభావతి(97) గురువారం ఉదయం మృతిచెందింది. వయోభారంతో ఉన్న ప్రభావతి బుధవారం రాత్రి ప్రొద్దుపోయేంతవరకు కుటుంబసభ్యులతో బాగా మాట్లాడి పరుండగా తెల్లరేలోపు ఆమె మృతిచెందింది. కుటుంబసభ్యులంతా ఆమె మృతిపట్ల తీవ్ర శోకానికి గురయ్యారు. ఆమె మృత దేహాన్ని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు సందర్శించి ఘననివాళులర్పించారు. ఆమె మృతికి ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె మృతదేహానికి శుక్రవారం ఉదయం 10గంటలకు డి.సి.పల్లిలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుమారుడు సత్యంబాబు తెలిపారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినంలో డీవైఎఫ్ఎ, ఎస్ఎఫ్ఎల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్లో దేకూరుపల్లి, బిజ్జంపల్లి జట్లు తలపడదగా దేకూరుపల్లి జట్టు ప్రథమ, బిజ్జంపల్లి జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. వారికి నిర్వాహకులు ప్రథమ, ద్వితీయ బహుమతుల కింద రూ.4వేలు. రూ.3వేల చొప్పున నగదు బహుమతులు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఐ, ఎస్ఎఫ్ఎఐ నాయకులు కాకు వెంకటయ్య, నాయబ్, బాషామొహిద్దీన్, కేవీ కృష్ణ గ్రామపెద్దలు రాజగోపాల్‌రెడ్డి కల్లూరి రవీంద్రారెడ్డి, వీర్ల తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న సోమన బోయిన రాజశేఖర్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు సోమనబోయిన రాజశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. గురువారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్ష రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత కార్డును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు చేతుల మీదుగా అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న సోమన్న బోయిన రాజశేఖర్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించారు.

# ఏకాగ్రతతో వాహనాలను నడపాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని సీఐ ఎన్.వెంకటరావు సూచించారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రమాదాలు చోటుచేస కొంటాయన్నారు. డ్రైవింగ్ సమయంలో ఇతర ఆలోచనలకు దూరంగా ఉండాలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. కార్మికులు సమన్వయం పని చేసి ప్రమాదాల్లేని డిపోగా తీర్చిదిద్దాలన్నారు. ఈ భద్రతా మాసోత్సవాలు వచ్చేనెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం డిపో యాజమాన్యం సీఐ, ఎస్ఐలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, గ్యారేజీ, ట్రాఫిక్ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఏసీబి డీఎస్పీని కలిసిన బీజేపీ అమర

**కావలి, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా స్వగ్రామం కావలి వచ్చిన ఏసీబీ డీఎస్పీ ఏ.రమేష్‌ని బీజేపీ నాయకులు అమర వేదగిరి గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 1983 టెన్త్ క్లాస్ బ్యాచ్ బాల్యమిత్రులందరికీ ఏసీబీ డీఎస్పీని ఘనంగా సన్మానించారు. టీచర్ ప్రసాద్, కొత్తూరు సుకుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా మాసోత్సవాలలో పాల్గొన్న డీఎస్పీ శ్రీధర్



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో గ్యారేజీ ఆవరణంలో గురువారం నుండి భద్రత మాసోత్స వాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి డీఎస్పీ శ్రీధర్ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనస్సు పెట్టి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ఇంటి సమస్యలను ఇంటిలోనే వదిలివెయ్యాలని, స్టీరింగ్‌పై చూపకూడని అన్నారు. సురక్షిత డ్రైవింగ్ విధానాలు పాటించకపోతే ప్రయాణికుల కుటుంబాలతో సహా డ్రైవర్ కుటుంబం కూడా సమస్యలకు, బాధలకు గురవుతుందని అన్నారు. అంతేకాక ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారుతుం దని వివరించారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజులపాటు వివిధ కార్యక్రమాల ద్వారా డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదం నివారించడంలో బస్సు డ్రైవర్ పాటు సదరు బస్సు కండక్టర్ కూడా బాధ్యత ఉంటుందని, అదే విధంగా బస్సు కండిషన్ నిర్వహణలో మెకానిక్‌ల పాత్ర కూడా ముఖ్యమని, అందువలన వారికి కూడా అవగాహన కార్యక్రమాలు, డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పనా రెడ్డి సభను నిర్వహించడంతో పాటు సిబ్బంది, అధికారులతో భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్కే ఖాదర్ మొహిద్దీన్, కావలి ఒకటవ పట్టణ సబ్ ఇన్స్‌ఫెక్టర్లు జానకి రామిరెడ్డి, జమాల్, ట్రాఫిక్ సూపెర్వైసర్ యం రామకృష్ణ, మెకానికల్ సూపెర్వైసర్ శీనయ్య, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఉద్యోగసంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అరుందతి వాడలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో జలదంకి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి పంచాయతీ లోని అరుంధతి వాడలో దశాబ్దాల కాలంగా సీసీ రోడ్లు లేక వర్షాకాలంలో స్కూలుకు వెళ్లే పిల్లలు, రోడ్లు సరిగ్గా లేక బురదలో నానా అవస్థలు పడుతున్న అరుంధతి వాడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా మంచి మనసుతో స్పందించిన ఎమ్మెల్యే స్కూలుకు వెళ్లే పిల్లల ఇబ్బందిని తెలుసుకునిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యేకి అరుంధతి వాడ ప్రజలు ఆనందంతో జీవితాంతం ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. పై కార్యక్రమంలో మండల ఐటీడీపీ కన్వీనర్ ఏగూరి రఘు, పులుగుంట మహేందర్ రెడ్డి, కూరపాటి దయాకర్ రెడ్డి, మల్లెల ఇస్సాకు, ఏగూరి రమణయ్య, ఏగూరి జనార్ధన్, చెరుకూరి మాల్యాద్రి, చెరుకూరి ఎలిశమ్మ, చెరుకూరు మనోహర్, ఏగూరి రాఘవేంద్ర మరియు అరుంధతి వాడ ప్రజలతో కలసి సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.

# ఇంటింటికి కుష్టి వ్యాధి సర్వే



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంటింటి కుష్టి వ్యాధి సర్వే కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా ఎయిడ్స్, టీబి నివారణ అధికారి ఎస్.కె ఖాదర్ వలీ తెలిపారు. గురువారం జేఎన్ఆర్ కాలనీ, కపాటి పాలెం అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎమ్స్‌కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి సర్వే పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే కనుక్కుంటే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని కొనియాడారు. ఈ కుష్టు వ్యాధి పైన అపోహలు విడనాడాలని ఈ విషయాన్ని ప్రతి ఒక్క వైద్య సిబ్బంది జనాలకు తెలియజేయాలని కొనియాడారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కుష్టి వ్యాధికి సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రతి ఆశా కార్యకర్త, ఒక మగ వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఈ సర్వే కార్యక్రమాన్ని 14 రోజులు సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్ఆర్ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.మానస, డాక్టర్ పర్వీన్ కపాటి పాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, సిఓ విజయలక్ష్మి, డిపిఎంఓలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కనియంపాడు గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్ష రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్నారు. శాశ్వత సభ్యత్వం కార్డును ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా తీసుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్ పోక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పంటల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి, కృష్ణంపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం సాగులో ఉన్న వరి, ఉలవ పంటలను మండల వ్యవసాయాధికారి ఆంజనేయుల నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పంటలకు సోకిన తెగుళ్లను గుర్తించి నివారణ చర్యలు వివరించారు. అనంతరం సచివాలయాల్లో రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చల్లా పూజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి దగ్గర కొలువైన నరసింహా స్వామి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ముక్కనుమ సందర్భంగా నెల్లూరు రంగనాయకుల పేట ఏటి దగ్గర కొలువైన శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారిని చూడడానికి భక్తులు భారీగా తరలివచ్చినారు. స్వామి అమ్మవారలను చూసి భక్తులు అమితానందం చెందినారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు యాభై కిలోల పులిహోర ప్రసాదం తయారు చేయించి స్వామి అమ్మవార్ల ప్రసాదం భక్తులకు అందచేశారు.

# చిన్నపిల్లలకు దుస్తులు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ఐదో వార్డు పరిధిలో ఉన్న పేదలకు అంగన్వాడి కేంద్రం ఉన్న చిన్న పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేసిన కావలి పట్టణ న్యాయవాది ఐ.సాయి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పిల్లలను బడులకు పంపాలని, పాఠశాలలో ఉండాలని ముఖ్యంగా 12 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడికి వెళ్లి విద్యను అభ్యసించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అనేకమైన సంక్షేమ పథకాలు వసతులు సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదువుకొని శిఖరాలు అధిరోహించాలని, చిన్నతనం నుండి క్రమశిక్షణ నేర్చుకోవాలని వారు తెలిపారు. అలాగే విద్య సంపన్నుడు కావచ్చునని ఎంతోమంది విద్యావంతులు నిరూపించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూలి పనులకు దూరంగా ఉంచి పాఠశాలలకు పంపించి ఉన్నత విద్యను అందించేందుకు సహకరించాలని తెలిపారు. మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అభిసాగర్, చంద్రశేఖర్ రెడ్డి, సాయికృష్ణ, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండ రెడ్డి టీచర్ పద్మకుమారి లక్ష్మీ పాల్గొన్నారు.

# బిట్రగుంట పూర్వ వైభవానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే






**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట పూర్వ వైభవానికి కృషి చేస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండలం విశ్వనాదరావు పేటలో యంగ్ లయన్స్ ఆధ్వర్యంలో (బుధవారం) రాత్రి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు యంగ్ లైన్స్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎక్కడో ఉద్యోగాలు చేస్తూ జన్మభూమిని గుర్తు పెట్టుకొని పండుగ సందర్భంగా ఇక్కడకు విచ్చేస్తూ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న యంగ్ లైన్స్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. బోగోలులో ప్రభుత్వ హాస్పిటల్, కేంద్రీయ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైల్వే ఇండస్ట్రీస్ తీసుకురావడానికి కృషి చేస్తున్నామని త్వరలోనే బిట్రగుంట ప్రజల కళ నెరవేరనుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బోగోలు, విశ్వనాధరావుపేట కలిపి మున్సిపాలిటీలో అయ్యే అవకాశం ఉందని, ఆ దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అలహరి సుధాకర్,బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగ్యశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, లేల్లపల్లి సుధీర్, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్ర వెంకటేశ్వర్ రెడ్డి, గోచిపాతల సంజయ్, సుభాని భాష, లేల్లపల్లి సందేశ్, చిలక జానకి రామ్, కాంద్ర రఘురాం నాయుడు, జనసేన నాయకుడు సూరిబాబు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న అళహరి సుధాకర్



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం అనంతవరం గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతవరం గ్రామ అధ్యక్షుడు వంశీ, ఉపాధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వెంకట్ యాదవ్ అధ్యక్షతన సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200మంది మహిళలు ముగ్గులు పోటీలో పాల్గొని రంగవల్లులతో ముగ్గులు వేశారు. స్లో బైక్, మ్యూజికల్ చైర్ వివిధ పోటీలు మహిళల సాంస్కృతిక కార్యక్రమం పాల్గొన్నారు. జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ మరియు వీరమహిళ కొప్పుల లక్ష్మి తదితరులు విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు పలువురు ప్రసంగించి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుధీర్, ఐటీ కో ఆర్డినేటర్ బాలు, అల్లూరు మండలం ఇంచార్జి కార్తీక్ శర్మ, సుంకర వినయ్, వేణు, ఈశ్వర్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

**సమాజ వికాసంలో వాతావరణ పరిశోధనలు..**

# సమాచార బట్వాడా అత్యంత కీలకం

**ఘనంగా వాతావరణ శాఖ 150 వసంతాల వేడుక**




**కావలి, మేజర్‌న్యూస్ :** వాతావరణ పరిస్థితులను నిరంతరం విశ్లేషించడం, డేటా తయారు చేయడం, అధికార యంత్రాంగానికి, ప్రజలకు సమాచారం ఇవ్వడంలో తమ శాఖ ఇతోధికంగా పనిచేస్తోందని కావలి వాతావరణ శాఖాధికారి జక్కల మల్లేశ్వర రావు తెలిపారు. దేశంలో వాతావరణ శాఖ ఏర్పాటై సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తికాగా కావలి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల శాఖ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సెలవు రోజులు ఐనప్పటికీ అందుబాటులో ఉన్న విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలువురు ఔత్సాహికులకు తమ శాఖ పనితీరుపై అవగాహన కల్పించారు. సప్త సముద్రాలలో శీతోష్ణ పరిస్థితులు, వాటి ప్రభావంతో వాతావరణంలో వచ్చే మార్పులు, అల్ప పీడనాలు, తుఫాన్లు, భారీ వర్ష సూచనలు, వాయు ప్రవాహాల వివరాలు ఇలా అన్నిటిపై 24/7 తతమ శాఖ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. తాము అందజేసే వివరాల ఆధారంగా రిజర్వాయర్ల వరద నీటి నిర్వహణ, విపత్తుల భారిన పడకుండా ప్రజలను సురక్షిత మార్గాలకు మళ్లించడం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తాము ఇచ్చే ముందస్తు సమాచారం ఆధారంగానే వ్యవసాయ ప్రణాళికలు సైతం రూపొందుతాయని వివరించారు. మానవ, జంతు, జీవ, వృక్ష సంబంధిత ఎన్నో అంశాలతో తమ శాఖ ముడిపడి ఉంటుందని చెబుతూ అందుకే 150 ఏళ్ల క్రితమే ప్రత్యేకంగా తమ శాఖ ఏర్పాటు జరిగిందని తెలియజేసారు. విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కాగా కార్యాలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అలంకరించగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇందులో సిబ్బంది పెద్దన్న, అజిత్ కుమార్, సాయి మణికంఠ, కుమారి, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కనుమ పండుగ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని శ్రీకొలను గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా శ్రీ సీతాకోదండ రామస్వామి దేవస్థానం నందు శ్రీరామ స్వామి వారికి గరుడసేవ కార్యక్ర మాన్ని రాత్రి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ గరుడ సేవలో స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. అలాగే స్వామి వారికి చందనం రంగు పట్టువస్త్రాలలో కన్నులు మిరుమిట్లు గొల్పేలా అంత్యత ఆకర్షణీయంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ గ్రామో త్సవంలో స్వామి వారి ప్రసాదం అరచేతిని మించిన జాంగ్రీ, దోసిళ్ళతో పొంగి పోర్లేలా గుగిళ్ళు, భక్తులకి, అందజేశారు. గరుడు సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

# కలుగోళ్ళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం సర్వాయిపాలెం గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన కలుగోళ్ళ శాంభవి అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలవర్షం కురిపించారు. భారీ ఎత్తున బాణా సంచా పేల్చి ఎమ్మెల్యే పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 5లక్షలు అందజేస్తానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

# మాజీ కౌన్సిలర్ ఆదరణ కూడికకి హాజరు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి స్థానిక కచ్చేరమిట్ట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరగుంట సరోజిని మరణించారు. గురువారం వారి ఆదరణ కూడికకు పీఏబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిడిడి దివాకర్ హాజరై, ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొద్ది నిమిషాలు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబంలో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో ఈ ఆదరణ కూడికకు హాజరయ్యారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న శేషగిరి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం ముసునూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్ష రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్నారు సభ్యత కార్డును కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న శేషగిరిని ఎమ్మెల్యే అభినందించారు.

# బెస్తలకు తీరని ఎస్టీజాబితా కలలు

## అమలుకు నోచుకోని హామీలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాల తరబడి మత్స్యకారులైన బెస్త సంఘీయులను ఎస్టీల జాఇబితాలో చేర్చాలన్న కల నెరవేరలేదు. నేతలెందరో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలు చేసిన బెస్త సంఘీయులు 2009లో డిల్లోలో కూడా ధర్నా చేశారు. అప్పట్లో యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ వారికి హామీ ఇచ్చినా అమలుకాకపోగా 2014నుండి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమైనా పట్టించుకోవాలని, మత్స్యకారులైన బెస్తసంఘీయులను ఎస్టీల జాబితాలో చేర్చాలని వారంతో కోరుతూనే ఉన్నా తమ కోరిక నెరవేరడంలేదని వారంతా ఆవేదనతో ఉన్నారు. 2009లో ఆంధ్రప్రదేశ్ నుండి అప్పటి రాష్ట్ర బెస్తసంక్షేమ సంఘ నాయకుడు దివంగత వి.వి.శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో వివిద జిల్లాలకు చెందిన సంఘ నాయకులు 200మంది డిల్లీకి వెళ్ళగా నెల్లూరు జిల్లానుండి ఆసంఘ జిల్లా అధ్యక్షుడు పుట్టుబోయిన సుబ్బరాయుడు (ఆత్మకూరు మండలం మహిమలూరు), జిల్లా నాయకులు ఎం.వెంకటేశ్వర్లు,. మద్దినేని నారాయణ, సి.హెచ్.రాజశేఖర్‌లు కూడా వెళ్ళి పార్లమెంట్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనాదిగా అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధికి నోచుకొనక నానా అవస్థలు పడుతున్నామని, కుల వృత్తితో జీవనం సాగించాలంటే తగిన అవకాశాలు లేవని, తమ కులాన్ని ఎస్టీల జాబితాలో చేర్చితో అన్నిరంగాల్లో సంక్షేమ ఫలాలు అందుకోగలమని, అభివృద్ధి చెందగలమని కోరారు. మహారాష్ట్రకు చెందిన ఎంపి రాథోడ్, వివిద రాష్ట్రాల అధ్యక్షలతో కలిసి తాము యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీని కలిశామని, ప్రణబ్‌ముఖర్జీ, చిదంబరం, మీరాకుమారి తదితర కేంద్రమంత్రులను కూడా కలిశామని, తమగోడు విన్పంచి వినతిపత్రాలు సమర్పించగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీలిచ్చారని ఆసంఘ నాయకులు పేర్కొన్నారు. 1970 నుండి పి.వి.నరశింహరావు, జలగం వెంగళరావు తదితరలంతా ప్రతిపాదించినా తమ సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. నేషనల్ బిసి కమీషనర్, ఏఐటియు, సిఐటియు కేంద్రనాయకులకు కూడా వినతిపత్రాలిచ్చామన్నారు. దేశంలో ఆరు రాష్ట్రాల్లో మినహా మిగతాచోట్ల బెస్తలు ఎస్టీలుగా ఉన్నారని,



డిల్లీలో ధర్నా చేస్తున్న బెస్తసంఘీయులు, ఫైల్‌ఫోటో

ఆంధ్రప్రదేశ్‌తో సహా మరో ఐదు రాష్ట్రాల్లోనే బిసిలుగా ఉన్నామని వారు వివరించారు. తమ విన్నపంతో సానుకూలంగా స్పందించిన అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి బెస్తలను ఎస్టీల జాబితాలో చేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని బెస్తసంక్షేమసంఘ జిల్లా అద్యక్షుడు పుట్టుబోయిన సుబ్బరాయుడు పేర్కొన్నారు. కానీ ఈనాటికీ ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరికో వినపతిపత్రాలు సమర్పించినా కేంద్రంలో అధికారంలో ఉన్న యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ హామీతో తప్పక తమ ఆశ నెరవేరగలదని, కోర్కె ఫలించగలదని గంపెడు ఆశ, కొండంత విశ్వాసంతో డిల్లీ నుండి ఆనాడు తిరిగి వచ్చామని, అప్పటినుండి వారు అధికారంలో ఉన్నంతవరకు ఆశపడి అనంతరం ఆశలు వదులుకొని నూతన ప్రభుత్వంపై ఆశతో ఉన్నామని సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డికి కూడా వినతిపత్రాలు సమర్పించామని, ఆయన ఆధ్వర్యంలో కేంద్రప్రముఖులకు విన్నవించేందుకు యత్నించినా ఫలితం లేకపోయిందని సుబ్బరాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వంలోనైనా వారి ఆశలు ఫలిస్తాయేమో చూడాల్సి ఉంది.

## రోడ్డుభద్రతపట్ల అవగాహన

# పెంపొందించుకోవాలి

▶ ప్రమాదరహిత ప్రయాణం సాగించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుభద్రతపట్ల వాహనాలు నడిపే డ్రైవర్లు తగిన అవగాహన పెంపొందించుకోవాలని, ప్రమాదరహిత ప్రయాణం సాగించాలని, ట్రాఫిక్ నిబంధనలు తుచ తప్పక పాటించాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. గురువారం రోడ్డుభద్రతామాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ షేక్ కరిమున్నీసాబేగమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో రాములు అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వాహనాలను నడిపేవారు ప్రవాంతంగా, మానసికవత్తిడిలేకుండా వాహనాలను నడపాలని, ప్రయాణీకులను సురక్షితంగా గమ్యం చేర్చాలని ఆయన సూచించారు. మితిమీరిన వేగం తగదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఆయన సూచించారు. డిపోలో డ్రైవర్లు తప్పకుండా రోడ్డు నియమావళిని పాటించాలని, తగిన జాగ్రత్తలు వహించాలని రాములు సూచించారు, గ్యారేజి సిబ్బంది ప్రతిరోజూ బస్సుల టైర్లు, బ్రేకులు, గ్లాస్,లైట్లు, తదితరాలన్నింటిని పరిశీలించి అన్నింటిని కండిషన్‌లో ఉంచాలని ఆయన కోరారు. రోడ్డుపై బస్సులను నియమావళిమేరకు ఎడమవైపునే నడపాలని, రన్నింగ్‌లో బస్సులను జాగ్రత్తగా నడపాలని రాములు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంటి సి.హెచ్.రాజ్‌కుమార్, ఏఎంఎఫ్ బాబూరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా కుష్టువ్యాధి సర్వే చేపట్టాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించే అనుమానిత ఇంటింటా కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పక్కాగా నిర్వహించాలని వైద్యాధికారిణి వినీత పేర్కొన్నారు. గురువారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే బృందం ప్రతిఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరీక్షించి శరీరంపై స్పర్శలేని రాగిరంగు మచ్చలను గుర్తించి నమోదు చేయాలన్నారు. సర్వేలో అల సత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గుర్తించే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీహెచ్వో శివకుమారి, హెచ్ వెంకట సుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాకల బీచ్‌లో ముగ్గురు మృతి, ఒకరు గల్లంతు..

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో ముగ్గురు మృతి, ఒకరు గల్లంతైన ఘటన చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి డా. డోలా బాల వీరాంజనేయులు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం కందుకూరు ఏరియా ఆసుపత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీచ్‌లో ముగ్గురు మృతి



చెందడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా బీచ్‌ల దగ్గర అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చనిపోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. మృతదేహాలకు పంచనామా త్వరగా పూర్తిచేసి వారి మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించాలని వైద్య అధికారులకు సూచించారు.

# వీర్లగుడిపాడును ఆత్మకూరు మండలంకు మార్చాలన్నది కంఠశోషేనా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వరదలు సంభవించినా, భారీవర్షాలు కురిసినా, సోమశిల జలాశయం నుండి అధికనీటిని పెన్నానదికి విడుదల చేసినా ఆందోళనకు గురయ్యే గ్రామం, అందరికీ గుర్తుకు వచ్చే గ్రామం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం వీర్లగుడిపాడు. ఈగ్రామం సమీపంలోని ఆత్మకూరు మండలంలోకి మార్చాలన్న ఆగ్రామస్థుల కోరిక కంఠశోషగానే మిగిలింది. కేవలం ఐదారువందల జనాభా, 400 మంది ఓటర్లు కలిగిన చిన్నగ్రామమై అయినా ఇరువైపులా పెన్నా, బగ్గేరు నదులు ఉండడంతో పుష్కలంగా సాగునీటి వసతి కలిగి పైర్లతో పచ్చదనం కళకళలాడుతూ కన్పిస్తుంటుంది. గతంలో వరి, కొబ్బరి, సపోటా, తమల పాకులు తదితర పంటలు అధికంగా ఉండేవి. కొంతకాలం క్రితం రొయ్యలు, చేపల గుంటలు కూడా అధికంగా తీసి కొనసాగించారు. క్రమీణా వాటిని కూడా తొలగించి వరిపైరు సాగుచేస్తున్నారు. తమలపాకు తోటలు పూర్తిగా లేకుండా పోయాయి. కొబ్బరిచెట్లు మాత్రం అధికంగా ఉన్నాయి. కాగా ఈగ్రామానికి సంబంధించి పలు సమస్యలు అనాదిగా ఉన్నా నాయకులు హామీలివ్వడమే తప్ప వాటిని గురించి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. వీర్లగుడిపాడు ఆత్మకూరుకు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉండగా మద్యలో బగ్గేరు ఉంది. రాకపోకలు సాగించే అవకాశం లేదు. అదీగాక ఈ గ్రామం సంగం మండలంలో ఉంది. ఏ పనిబడినా మండల కేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 33కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంది. ఆత్మకూరు మండలంలో తమ గ్రామాన్ని చేర్చాలని, బగ్గేరుపై వంతెన నిర్మిస్తే కేవలం ఐదు కిలోమీటర్లలో ఆత్మకూరు ఉన్నందున, తమ అవసరాలన్నింటికి ఆత్మకూరే అయినందున ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్థులు అనాదిగా చెబుతుండగా ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు అలకించడం, అనంతరం మరిచిపోవడం సాగుతోంది. పెన్నా, బగ్గేరు నదుల మద్య ఈ గ్రామం ఉండడంతో భారీ వర్షాలు కురిసినా, పైతట్టు ప్రాంతాల్లో వర్షాలు అధికమై సోమశిల జలాశయానికి నిండుగా చేరాక నీటిని పెన్నానదికి లక్షలాది క్యూసెక్కులు విడుదల చేస్తే నదీపరీవాహకంలో లోతట్టుగా ఉన్న వీర్లగుడిపాడు జలదిగ్గంధంకు గురికావడం, గ్రామంలోకి ఐదారు అడుగుల నీరు ప్రవేశించడం జరుగుతుంది. గ్రామంలో ఒకే ఒక కమ్యునిటిహాల్ ఉండగా అందరూ అక్కడే తలదాచుకొని కాలంగడుపుతుంటారు. అధికారులు ఈవలవైపు చేరి ఆహారపధార్థాలు పడవలద్వారా చేరవేస్తుంటారు. అయితే ఇంతటి ఆందోళనకరమైన పరిస్థితిలో ఈ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలంటే సారవంతమైన నేలలు, పుష్కలమైన సాగునీరు, ఏడాదిపొడవునా పంటలు అంటూ గ్రామస్థులు తిరస్కరిస్తుంటారు. చిన్న గ్రామమైనా పాడిపంటలతో గ్రామస్థులకు లాభసాటిమాత్రమే కాకుండా రవాణాదారులకు, వాహనాలకు, విద్యుత్‌చార్జీలు రూపేణా అధికంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కూలీలకు నిత్యం ఉపాధి ఉంటుంది. అలాంటి గ్రామం పలు సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి ఆత్మకూరు మండలంలో చేర్చడం, బగ్గేరుపై వంతెన నిర్మించడం, వరదల దృష్ట్యా ఒక పక్కా పునరావాసకేంద్రం నిర్మించడం తదితర చర్యలు తీసుకోవడం లేదని అందరూ వాపోతున్నారు. గత వరదల సమయంలో అప్పటి రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పడవలో ఆగ్రామానికి వెళ్ళి ప్రజలను పరామర్శించగా తమ అవసరాలను గురించి వారు వివరించగా బగ్గేరుపై వంతెన గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో చేర్పించడం తదితరాల గురించి హామీ ఇచ్చారు. అయితే ఆయన గుండెపోటుకు గురై హఠాన్మరణం పొందారు. దివంగత గౌతంరెడ్డి స్థానంలో వారసుడుగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా ఈ గ్రామం గురించి స్పందించలేదు. ఈ నూతన ప్రభుత్వంలో అత్మకూరు అభివృద్ధిప్రదాత, ఇలాంటి సమస్యలను సునాయాసంగా తీర్చగలిగే సమర్ధ నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్రమంత్రి వర్గంలో దేవాదాయశాఖామంత్రిగా ఉన్నారు. ఆయన తలచుకుంటూ ఈసమస్య పరిష్కారమవుతుందని ఆగ్రామస్థులు గంపెడాశలు పెట్టుకొని ఉన్నారు. ఆయన స్పందింస్తారేమో చూడాల్సి ఉంది.

# 'సొమ్ము'రెడ్డిది కల్తీ బతుకు : మాజీ మంత్రి కాకాణి

## సోమిరెడ్డి అవినీతి, అక్రమాలతో కూడిన కల్తీ బతుకు బతుకుతున్నాడంటూ మండిపడ్డ కాకాణి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, నేదురుమల్లి, వెలికంటిపాళెం, శాంతినగర్, పులికొల్లు గ్రామాలలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. చంద్రబాబు మోసాలు, సోమిరెడ్డి విచ్చలవిడి అవినీతితో సర్వేపల్లి ప్రజల బాధ వర్ణాతీతమని, ఇరిగేషన్ పనులలో కొంతమంది ఇరిగేషన్ అధికారుల సహకారంతో పనులు చేయకుండానే, సోమిరెడ్డి బిల్లులు స్వాహా చేశాడన్నారు. ఇరిగేషన్ అవినీతిపై విచారణ జరిపించి, సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకులతోపాటు, సంబంధిత ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు కూడా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ప్రభుత్వాలు ఎప్పటికీ శాశ్వతం కాదని, ప్రభుత్వం మారిన వెంటనే విచారణ జరిపించి, వాటాలు అందుకున్న ఇంజనీరింగ్ అధికారులు అందరిపై కఠినమైన చర్యలు చేపడుతామన్నారు. గత నీరు-చెట్టులో అక్రమాలు జరిగినప్పుడు ఇంజనీరింగ్ అధికారులు కాళ్లవేళ్ల బ్రతిమిలాడితే విడిచిపెట్టి, తప్పు చేశారని, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారుల తీరు మారకపోవడం పట్ల, భవిష్యత్తులో ఖచ్చితంగా కఠిన చర్యలు చేపడతామని, అవినీతి, అన్యాయం, అక్రమాలకు కలయికతో కూడిన కల్తీ బతుకు బతికే సోమిరెడ్డిని ప్రజల సొమ్ము కక్కించేంతవరకు విడిచిపెట్టమన్నారు. సూపర్ సిక్స్ పేరిట చంద్రబాబు మోసాలను ప్రజలు పదేపదే గుర్తు చేసుకుంటూ, కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈరోజుకి, ఈరోజు ఎన్నికలు జరిగినా, కూటమి ప్రభుత్వానికి పట్టుమని పది సీట్లు కూడా రావు అని ఎద్దేవా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది, అందిన ఆర్థిక సహాయంతో సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకునే వారమని, గతాన్ని తలుచుకొని, ప్రజలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాదేనని గర్వంగా చెప్పగలమన్నారు. అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజలతో మమేకమై, ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలవడం బాధ్యతగా భావిస్తున్నామని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడంతో పాటు నెల్లూరు జిల్లాలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమన్నారు. ఇటీవల కాలంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య నాయుడు, వెలుతుర్ల బాలిరెడ్డి, వెంకటరమణయ్య గౌడ్, తోడేరు ఎంపిటిసి సభ్యులు స్వర్ణ సుగుణమ్మ ఇళ్లకు వెళ్లి, కుటుంబసభ్యులను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు.

## భక్తితో కొలిస్తే కొంగుబంగారం ఇచ్చే వరాల తల్లి ఆరిమానిగంగమ్మ

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్ :** భక్తితో కొలిస్తే కొంగుబంగారం ఇచ్చే వరాల తల్లి ఆరిమని గంగమ్మ అని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్ అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం ఆరిమాకుల్లో పల్లెల్లో వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ఆరిమానీ గంగమ్మ సేవలు చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు పార్టీ నాయకులు మేల తాళాలతో జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్‌కు స్వాగతం పలికారు అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆరిమాని గంగమ్మ సంక్రాంతి ఉత్సవ ఆదాయం మొత్తం ఆరు లక్షల 40వేల 990 రూపాయలు. వచ్చింది.. సేవ టికెట్ల ద్వారా రెండు లక్షల21వేల 735 రూపాయలు. తాత్కాలిక హుండీ ద్వారా2 లక్షల 42వేల999 రూపాయలు. శాశ్వత ఉండి ద్వారా లక్ష 76వేల 256 రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో తిమ్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తిమ్మారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జై చంద్రబాబు నాయుడు టిడిపి నాయకులు రాజశేఖర్ నాయుడు, సాఫ్ట్వేర్ బాలు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, ఆలయ కమిటీ నిర్వహకులు ధనుంజయ నాయుడు జలేంద్ర నాయుడు, దామునాయుడు వెంకటరమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనంబోల్తా : ముగ్గురికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అక్కింవారి పల్లి జాతీయ రహదారి వద్ద గురువారం ద్విచక్ర వాహనం బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే పలమనేర్‌కు చెందిన మురళి(19) బాలు(20) భార్గవ(20)లు ద్విచక్ర వాహనంలో వెళ్తూ సూచిక బోర్డులను ఢీకొనడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడింది వీరిని 108 వాహనం ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# కోలాహలంగా ఏటి పండగ

- జనసంద్రంగా మారిన పెన్నా తీరం
- గొబ్బెమ్మ నిమజ్జనోత్సవానికి పెద్దఎత్తున పోటెత్తిన భక్తులు
- కుటుంబాల మధ్య ఆత్మీయత, అనురాగాలకు నిదర్శనం ఏటి పండుగ
- మంత్రి పొంగూరు నారాయణ





**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కుటుంబాల మధ్య ఆత్మీయత, అనురాగాలకు నిదర్శనం నెల్లూరు పెన్నా నది తీరాన నిర్వహించే ఏటి పండుగ అని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గురువారం నగరంలోని పెన్నా నది ఒడ్డున కోలాహలంగా గొబ్బెమ్మల నిమజ్జోత్సవ (ఏటి పండుగ) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తి గొబ్బెమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆత్మీయత, అనురాగాలతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ప్రత్యేకించి నెల్లూరు నగరంలో పెన్నా నదిలో ఏటి పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భోగి సంక్రాంతి కనుమ పండగల అనంతరం పెన్నా నదిలో గొబ్బెమ్మలను నిమజ్జనం చేసి తమ ఇష్ట దేవతలను కొలుస్తారన్నారు. ముఖ్యంగా జిల్లాలోని తొమ్మిది దేవాలయాలకు చెందిన దేవతమూర్తులు ఇక్కడ ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. గొబ్బెమ్మల పండగకు విచ్చేసే భక్తుల కోసం మున్సిపల్ శాఖ ఇరిగేషన్ శాఖ పోలీస్ తదితర శాఖ సమన్వయంతో ఎంతో చక్కగ ఏర్పాట్లు చేశారని అభినందించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మన పెద్దలు మన కందించిన అందించిన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని, తద్వారా కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని మంత్రి చెప్పారు. అనంతరం సహపంక్తి భోజనాల్లో మంత్రి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవాలయాల ఉత్సవ విగ్రహాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆద్యంతం కోలాహలం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, మానవ సంబంధాల విలువలు పెంపొందేలా ఈ ఏటి పండగ గొప్ప మధురానుభూతిగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, కప్పిర రేవతి నగర అధ్యక్షుడు మావిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అన్ని శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# చుంచులూరులో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న కంచి వెంకటసుబ్బయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీలలో రాజుపాలెం జట్టు విన్నర్ గాను, చుంచులూరు జట్టు రన్నర్ గాను నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు 20,116 రూపాయలు, ట్రోఫీని, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 15,116 రూపాయలు, ట్రోఫీని మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసులు, టోర్నమెంట్ నిర్వాహకులు కంచి రాము చేతుల మీదుగా అందజేయడం జరిగింది.



ఈ సందర్భంగా మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల మోజులోపడి యువత జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని, క్రీడల మీద వారి దృష్టిని మరల్చడం ద్వారా వారిలో శారీరిక మానసిక ధృఢత్వం ఏర్పడి సన్మార్గంలో పయనించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణ చర్యలలో భాగంగా చుంచులూరు హైవేపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరగా, వాటిని ఏర్పాటు చేసేందుకు కంచి రాము అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలిశెట్టి రఘు, గ్రామ పెద్దలు కలిశెట్టి వెంకట రమణయ్య, జొన్నా సత్యనారాయణ, దువ్వూరు జయదేవ్, ఇరుకు మాటిమురళి, కలిశెట్టి శివరావు, యలగాల వెంకటేశ్వర్లు, బత్తలపల్లి రోశి రెడ్డి, ఇందూరు నరసారెడ్డి, వేమన వినోద్, వేమన సుబ్రమణ్యం, రవీంద్ర కుమార్, రాజేంద్ర కుమార్, జొన్నా రాగదీప్, మురళి కృష్ణమాచార్యులు, సుబ్బారెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు, శేషయ్య, పెద్ద కొండయ్య,రాజా, శ్రీనివాసులు, సుమన్, శైలేంద్ర, అన్వేష్ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు ఉచితంగా గర్భాశయ ముఖ ద్వారపు క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధురెడ్డి వెల్లడించారు. దీనికి సంభందించిన పోస్టర్‌ను గురువారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మెడికవర్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు. సామాజిక బాధ్యతలో భాగంగా క్యాన్సర్ పై అవగాహన, నివారణే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిందురెడ్డి వివరించారు. అందులో భాగంగా ఈ జనవరి నెలను సర్వైకల్ క్యాన్సర్ అవగాహన నెలగా పాటిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఈనెల 31వ తేదీ వరకూ 5100/- రూపాయల విలువైన సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మంచి కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. మెడికవర్ హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌బాబు, పిఆర్వో చందు వర్మ, అర్జున్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ నేత మన్నారపుకు సన్మానం

## పాల్గొన్న నేదురుమల్లి

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని వైఎస్ఆర్సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసంలోనే ఎంజెఆర్ భవనంలో వెంకటగిరి నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షించారు. అనంతరం సైదాపురం మండలానికి రెండవసారి వైయస్సార్సీపి మండల కన్వీనర్‌గా మన్నారపు రవికుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన మండల కన్వీనర్‌ను ఘనంగా శాల్వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఆరు నెలల పాలనలో కూటమి చేస్తున్న అరాచకాలు దౌర్జన్యాలకు ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఉత్సాహాన్ని చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని తెలియజేశారు. కేవలం పింఛన్లు మాత్రమే పెంచి అర్హులైన వారిని కూడా తొలగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తప్పు చేసిన పోలీస్ రెవెన్యూ అధికారులను ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు చేసిన అధికారులపై విని వెంటనే కేసులను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం వెంకటగిరి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి భవనంలో సైదాపురం మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రామ్ కుమార్ రెడ్డికి శాలువాలు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.




సూర్య



**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227


## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న బూత్ ఇన్‌చార్జ్ పొద మాధవరావు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇన్‌చార్జ్ పొద మాధవరావు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లక్ష రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్నారు సభ్యత కార్డును ఉదయగిరి ఎమ్మెల్యే కాకర సురేష్ చేతుల మీదుగా అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న బూత్ ఇన్‌చార్జ్ పొద మాధవరావు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పోక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వేట ఉత్సవ కార్యక్రమం



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం వద్ద బుధవారం రాత్రి కనుమ పండుగ సందర్భంగా ఘనంగా పార్వేట ఉత్సవ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని పలు దేవాలయాల్లోని ఉత్సవమూర్తులు విగ్రహాలు గ్రామ దేవత అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోకి చేరుకుని భక్తులకు దర్శనమిచ్చారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సౌజన్య దంపతులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.